ఆదివారం 19 ఆగస్టు 2007 ఆంధ్రజ్యోతి

**Sunday, 19th August 2007**
**Andhra Jyothi**
**Tamil Nadu Edition**

# కళాభిమానం

## అమెరికా టు ఇండియా

నాట్యం కోసం దేశాంతరాలను దాటుకుంటూ చెన్నయ్ చేరుకుంది దివ్య వింజమూరి. కారణం తాను అమెరికాలో పుట్టి పెరిగినా అచ్చతెలుగు అమ్మాయిగా సాంప్రదాయాలను ఆచరణలో పెట్టాలన్న సంకల్పమే. ఆరేళ్ల వయస్సు నుంచి నాట్యంపై ఉన్న మక్కువతో అమెరికాలోని ప్రముఖ నాట్యాచారిణి వృందాశిని సదానంద కళామండపంలో శిక్షణ తీసుకుంది. కానీ ఇంకా భరతనాట్యం, కూచిపూడిలో ప్రావీణ్యం సాధించాలనే ధ్యేయంతో చెన్నయ్ చేరుకుంది. ఇక్కడ ప్రముఖ నాట్యాచారులు వెంపటి చినసత్యం శిష్యురాలైన సత్యప్రియ వద్ద భరతనాట్యం, కూచిపూడిలపై ప్రత్యేక శిక్షణ తీసుకుంది. అంతే కాదు తాను నేర్చుకున్న భరతనాట్యం, కూచిపూడి అరంగేట్రం కూడా వేంకటేశ్వరుని సమక్షంలో జరగాలనే తలంపుతో చెన్నయ్‌లోని టిటిడి సమాచార కేంద్రంలో ప్రదర్శన ఇచ్చి ప్రముఖుల ప్రశంసలు పొందింది. ప్రదర్శన ముగిసిన వెంటనే తిరిగి అమెరికా బయలుదేరిన దివ్య వింజమూరి 'తరుణి'తో మాట్లాడుతూ.. ''నేను తెలుగు అమ్మాయినే. నాన్న ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు. మా కుటుంబం అమెరికాలో స్థిరపడింది. ఆరంభంలో నాట్యం.. కళలంటే మక్కువతో అక్కడి కళామండపంలో శిక్షణ తీసుకున్నాను. తదనంతరం 'తానా' వంటి వందలాది కార్యక్రమాల్లో ప్రదర్శనలు ఇచ్చాను. అంతేకాకుండా ఇండియాలో కూడా ప్రదర్శనలు ఇచ్చి ప్రశంసలు పొందాను. అయితే మన సాంప్రదాయ నాట్యాలైన భరతనాట్యం, కూచిపూడిలపై పట్టు సాధించాలనే ధ్యేయంతో వాటిపై శిక్షణ తీసుకున్నాను. దీనిపై ఇంకా ప్రావీణ్యం సాధించటానికి చెన్నయ్ వచ్చి గురువు సత్యప్రియ వద్ద శిక్షణ తీసుకున్నాను. తదనంతరమే అరంగేట్రం చేశాను. ప్రస్తుతం నేను అమెరికా రక్షణశాఖలో ఇంజనీర్‌గా విధులను నిర్వర్తిస్తున్నాను. అయినా కూడా మనదేశపు సంస్కృతికి చిహ్నాలైన భరతనాట్యం, కూచిపూడిలో అంతర్జాతీయ గుర్తింపు పొందటమే ధ్యేయంగా తల్లిదండ్రులు, గురువుల ప్రోత్సాహం అనుకున్నది సాధించటమే కాకుండా మన సాంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేస్తాననే నమ్మకం నాలో ఉంది. అందుకు వేంకటేశ్వరుని ఆశీస్సులు కూడా ఉంటాయి'' అని దివ్యా వింజమూరి ఆశాభావం వ్యక్తం చేసింది.

(ఆన్‌లైన్ - చెన్నయ్)

పేరు: దివ్య వింజమూరి
తల్లిదండ్రులు: వసంత, కులశేఖర భావనచారి
విద్యాభ్యాసం: ఎలక్ట్రికల్ ఇంజనీర్, వాషింగ్టన్, అమెరికా
ప్రత్యేకత: భరతనాట్యం, కూచిపూడిలో ప్రావీణ్యం
ధ్యేయం: నాట్యంలో అంతర్జాతీయంగా గుర్తింపు పొందటం
చిరునామా: 6510, అలెక్సేస్ లేన్, స్ప్రింగ్‌ఫీల్డ్ వి ఎ 22152, యూఎస్ఏ
ఇ-మెయిల్: divya.vinjamuri@gmail.com



